# నక్షత్రకుడు

హరిశ్చంద్ర కావ్యంలోని ఈ పాత్ర మహాకవి గౌరన సృష్టి. నక్షత్రకుడు విశ్వామిత్రుని శిష్యుడు. హరిశ్చంద్రుని నుండి ధనం వసూలు చేసుకోవటానికి ఈ నక్షత్రకుడిని నియోగిస్తాడు.

భార్యని, పుత్రుడినీ వెంటబెట్టుకుని, కట్టుబట్టలతో రాజ్యాన్ని వదిలి బయలుదేరిన హరిశ్చంద్రుని వెంట ఉండి నానా రకాలుగా బాధిస్తాడు. అరణ్యాలలో వాళ్ళు అలసిపోయి కూర్చుని ఉంటే నడవమని బలవంతం చెయ్యటం, వాళ్ళు నడుస్తూ ఉంటే తనకి అలసటగా ఉంది అని కూర్చోవటం, ఆకలి, దాహం అని ఊరికే గడియ గడియకీ మొండిగా బాధించటం, హరిశ్చంద్రుని కొడుకుని చంకలో నుంచి దింపి తనని ఎత్తుకోమనటం లాంటివి చేసి విపరీతంగా విసిగించి బాధలు పెడతాడు.హరిశ్చంద్రుడి వద్ద నుంచి ధనం వసూలు చేసుకోవటానికి అతని చేత , భార్యా పిల్లలని అమ్మించి, చివరికి హరిశ్చంద్రుని కూడ అమ్మేసి తనకి రావలసిన ధనం వసూలు చేసుకునే అతి కర్కోటక పాత్ర ఇది.

ఇప్పటికీ మన తెలుగు దేశంలో మహా మొండివాళ్లని "నక్షత్రకుడు" అని పిలవటం కద్దు.అదండి మన నక్షత్రకుడి సంగతి....గౌరన గారు ఈ పాత్రని కలకాలం నిల్చి పోయేటట్టు సృష్టించారు.

Keywords: nakshatrakuDu, hariScandruDu, viSwAmitruDu, rAjyam, kaTTu baTTa, mahA kavi, gaurana, hariSchandra kAvyam



Vamsi M Maganti www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com